# వాగులు దాటి...వంకలు దాటి..


# వైద్య సేవలు

## మన్యంలో మెరుగైన సేవలందిస్తున్న మొబైల్ మెడికల్ యూనిట్



కొండవాగు ప్రవాహం దాటుతూ, వైద్య శిబిరం నిర్వహణకు వెళుతున్న మొబైల్ మెడికల్ యూనిట్

కొయ్యూరు, ఆగస్టు 3 (ఆన్‌లైన్): మారుమూల గ్రామాలకు వైద్య సేవలందించేందుకు ఏర్పాటు చేసిన మొబైల్ మెడికల్ యూనిట్ మండలంలోని మఠంభీమవరం పంచాయతీకి మినహా అన్ని ప్రాంతాల్లో మెరుగైన సేవలందిస్తున్నది. ఎపిడమిక్‌లో వ్యాధుల నివారణకు అధికారులు తీసుకున్న ప్రత్యేక చర్యలలో భాగంగా, మొబైల్ మెడికల్ యూనిట్‌లను ఏర్పాటు చేశారు. ఈమేరకు ఈ యూనిట్‌లు వారంలో నిర్వహించాల్సిన మెడికల్ క్యాంపుల వివరాలు ఐటిడిఎ పిఓ నిర్ధేశించిన ప్రకారం జరగాల్సి ఉంది. ఈమేరకు మండలంలో అత్యంత మారుమూల గ్రామాలైన బూదరాళ్ల, యు.చీడిపాలెం, మఠంభీమవరం పంచాయతీలకు ప్రాధాన్యత కల్పించి పిన్‌పాయింట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి, నెల రోజులకు షెడ్యూలు ఖరారు చేసి ఇచ్చారు. అయితే ప్రస్తుతం వర్షాల తీవ్రత పెరగడం వల్ల పిఓ ఆదేశానుగుణంగా గ్రామాల్లో మెడికల్ క్యాంపుల నిర్వహణ జరుగుతున్నాయి. మఠంభీమవరం పంచాయతీకి ఈ సేవలు అందడం లేదు. ఈ పంచాయతీకి వెళ్లాల్సిన దారులన్నీ కొండవాగు ప్రవాహాలకు కొట్టుకుపోయాయి. ఫలితంగా మెడికల్ యూనిట్ వెళ్లేందుకు వీలుగా లేకుండాపోయింది.



బూదరాళ్ల పంచాయతీలో నిర్వహిస్తున్న వైద్య శిబిరం

దీంతో ఆ పంచాయతీ పరిధిలోగల గ్రామాల్లోని వారికి వైద్య సేవలందించేందుకు ప్రత్యేకంగా ముగ్గురు ప్రైవేట్ వైద్యులను ఏర్పాటుచేసి, వైద్య సేవలందించేలా చర్యలు చేపడుతున్నారు. ఇలా మండలం నలుమూలలా మొబైల్ మెడికల్ యూనిట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నారు. ఈ సిబ్బంది ఇదే అంకితభావంతో మున్ముందు పనిచేస్తే, మన్యంలోని గిరిజనులు అంటువ్యాధుల బారినపడే ప్రమాదముండదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

News covered By 'Andhra Jyothi' News paper on dated 04.08.2007

Scanned with OKEN Scanner

Week days free medical camps were conducted in Koyyuru mandal & Golugonda mandal area limits.

# నేటనుంచి వైద్య వారోత్సవాలు

18/10/02

కె.డి. పేట, అక్టోబర్ 17 (ప్రభాతవార్త):

కె.డి. పేట మండలంలో శుక్రవారం నుంచి వైద్యవారోత్సవాలను నిర్వహించేందుకు ట్రైబల్ హెల్త్ వెల్ఫేర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు నిర్ణయించారు. ఆ సంస్థ ఆవిష్కరణ సభను గురువా రం కె.డి. పేటలో నిర్వహించారు. ఈ నెల 18న పాత కె.డి. పేటలోను, 19న బంగా రంపేటలోను 20న శరభన్నపాలెం, 21న ఎ.ఎల్.పురం, 22న కొంగశింగి, 23న నాగాపురం, 24న పాడి గ్రామాల్లో ఈ శిబిరాలను నిర్వహించి పేద రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి మందులు ఉచితంగా పంపిణీ చేయడానికి నిర్ణయించామని ఆర్గనైజేషన్ అధ్యక్షుడు పూర్ణచంద్రనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ కార్యదర్శి జి.సంజీవరావు, ఆరనైజర్ ఎం.సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

'VARTHA' Newspaper on dated 18.10.2002

...s and cultural competitions were conducted at RBC/ NCLP,KOYYURU and ... were distributed by MEO,KOYYURU to the winners on the occassion ...tional Child Labour day on 30/04/2006.

## విద్యార్థులకు ఆటల పోటీలు

కొయ్యూరు, ఏప్రిల్ 30: బాలకార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక రాజేంద్రపాలెం గిరిజన ఆరోగ్య సహకార స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చింతపల్లి మాజీ ఎమ్మెల్యే ఎం.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశాభివృద్ధికి కారుకులని, విద్యార్థులు దేశానికి ఆయువుపట్టువంటి వారన్నారు. విద్యార్థులు ఒక్క చదువులోనే కాకుండా ఆట పాటల్లో కూడా తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. ఈ ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి సిహెచ్.భానుమూర్తి బహుమతుల ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పూర్ణచంద్ర నాయుడు, ఎం.ఆర్.పి. రాము పాల్గొన్నారు.

item published in 'ANDHRABHOOMI' news paper on dated 30.04.2006

homeo medicalcamp was conducted at KOYYURU and homeo medicines

ted at KOYYURU and notified medicines
Peta , PHC on dated 30.04.2006

# సంతలో ఉచిత హోమియో శిబిరం

కొయ్యూరు, ఏప్రిల్ 30 (న్యూస్‌టుడే): గిరిజన ఆరోగ్య. సహాయ స్వచ్ఛంద సంస్థ అద్యక్షుడు పూర్ణచంద్రనాయుడు ఆధ్వర్యంలో ఆదివారం రాజేంద్రపాలెం సంతలో నిర్వహించిన హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 200మంది రోగులకు కె.డి. పేట హోమియో వైద్యాధికారి రామచంద్రరాజు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

conducted

Scanned with OKEN Scanner